క్లుప్తంగా

నేడు కలెక్టరేట్ ముట్టడి

నారాయణపేట: బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దళితబంధు, ఎస్టీబంధు, గృహలక్ష్మి, నిరుద్యోగ భృతి తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ముట్టడి నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో చేరుకుని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడిగా కృష్ణయ్య



మరికల్: జిల్లా కాంగ్రెస్ ఓబీసీ అధ్యక్షుడిగా మండలానికి చెందిన గొల్ల కృష్ణయ్యను గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు శ్రీకాంత్‌గౌడ్ చేతుల మీదుగా ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ పదవీ ఇవ్వడంతో జిల్లాలో కాంగ్రెస్‌బలోపేతానికి కృషి చేయడమే కాకుండా, రాబోయే ఎన్నికల్లో పేట నియోజకవర్గం నుంచి పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడికి, టీపీసీసీ అధికారప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

చేవెళ్ల సభను విజయవంతం చేయాలి



మద్దూరు: కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఈనెల 26న చేవెళ్లలో నిర్వహించే ప్రజాగర్జన సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, పార్టీ నాయకులు సంజీవ్, మహేందర్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు మండలం నుంచి అధిక సంఖ్యలో పార్టీశ్రేణులు కదిలిరావాలని పిలుపునిచ్చారు.

ఇంటింటికీ ఐదుమొక్కల పంపిణీ



నారాయణపేట: తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని ఏడోవార్డు కౌన్సిలర్ మహ్మద్ సలీం చేతులమీదుగా ఇంటింటికీ ఐదు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధికారులు నరేందర్‌గౌడ్, రవిశంకర్, ఆర్పీ పుష్ప, మహిళ సంఘం లీడర్లు మాధవి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ విజయవంతం చేద్దాం

నారాయణపేట రూరల్ : ఉపాధ్యాయ సంఘాల ఐక్య పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహిస్తున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేద్దామని ఆ సంఘం నాయకులు రెడ్డప్ప, బాలాజి, సూర్యచంద్ర గురువారం ఒక ప్రకటనలో కోరారు. పెన్షన్ విద్రోహ దినం పురస్కరించుకుని ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాకు తరలి రావాలని కోరారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. దివ్యాంగులకు అండగా నిలిచి పింఛన్‌ను రూ.4016లకు పెంచడం ఎంతో అభినందనీయమన్నారు. మాజీ సర్పంచ్ సిద్రామప్ప, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు హన్మంతు, మాణిక్యప్ప, మల్లప్ప, బస్సప్ప, పాల్గొన్నారు.

ఓటరు జాబితా పూర్తి చేయాలి

ఆత్మకూర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ పూర్తి చేయాలని తహసీల్దార్ రాజు అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌ఓలతో సమావేశం నిర్వహించారు. 2023 అక్టోబర్ 1నాటికి 18 ఏళ్లు నిండిన వారి వివరాలను సేకరించి నమోదు చేయించాలన్నారు. డీటీ చాణక్య, ఆర్‌ఐలు జయమ్మ, నర్సింహులు, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్రప్రసాద్, బీఎల్‌ఓలు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



ఓబ్లాపూర్‌లో మట్టిరోడ్డునిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

మాగనూర్: గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని ఓబ్లాపూర్‌కు రూ. 15లక్షల సొంతనిధులతో మట్టిరోడ్డు నిర్మాణానికి భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామానికి ప్రస్తుతం ఉన్నరోడ్డు గుంతలు ఏర్పడటంతో రవాణా సౌకర్యం ఇబ్బందికరంగా మారింది. గ్రామస్తులు తన దృష్టికి తీసుకురావడంతో పనులు ప్రారంభించామని తెలిపారు. మారుమూల గ్రామాలనుంచి అత్యవసర వైద్యం కోసం దవాఖానాకు వెళ్లాలంటే సరైన రోడ్డుమార్గం లేక ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మారుమూల గ్రామాన్ని అభివృద్ధి పరుస్తున్నారన్నారు. త్వరలోనే గ్రామానికి బీటీరోడ్డు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా స్థానిక రైతువేదికలో ఆయా గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 27కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పేదింటి ఆడబిడ్డలకు పెద్దన్న మన సీఎం కేసీఆర్ అని అన్నారు. రాష్ట్రంలో వివిధ పథకాల అమలుతో దేశంలోనే ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. రాబోయే ఎన్నికలో తెలంగాణ ప్రజలు మూడోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టడం ఖాయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్ నారాయణ, జెడ్పీటీసీ వెంకటయ్య, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ తిప్పయ్య, సర్పంచ్ రాజు, వడ్వాట్ సర్పంచ్ నర్సింహులు, బీఆఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, వాకిటి శ్రీనివాసులు, ఇన్‌చార్జి తహసీల్దార్ అమీర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న లయన్ గవర్నర్

నారాయణపేట రూరల్: ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన పేదలకు లయన్స్‌క్లబ్ చేయుతనందించింది. రూ. 9.30లక్షలతో బియ్యం, పప్పు, నూనె, చీరలు, టీషర్టు, వంటసామగ్రిని గురువారం అందజేశారు. లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ రూ.8లక్షలు మంజూరు చేయగా పట్టణవాసి లయన్స్‌క్లబ్ గవర్నర్ సొంతంగా రూ.1.30లక్షలతో దాదాపు 800మంది పేదలకు సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి లయన్ సభ్యుడు తన ఆదాయంలో కొంత సేవ చేయడానికి ఖర్చు చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా స్థానిక శ్రీరాఘవేంద్రస్వామి ఆయలంలో లయన్ సభ్యుడు, కూరగాయల వ్యాపారి గీతా, రవికుమార్‌గౌడ్ సొంత డబ్బులు రూ.9లక్షలతో నిర్మించిన షెడ్డును లయన్ గవర్నర్ హరినారాయణ్‌బట్టడ్ ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ డిస్టిక్ గవర్నర్ కోటేశ్వర్‌రావు, కెబినేట్ సెక్రటరీ మొల్గాన్ జనార్దన్, క్లబ్ అధ్యక్షుడు వెంకటయ్య, సెక్రటరీ సాయినాథ్, ట్రెజరర్ రవికుమార్‌గౌడ్, శ్రీనివాస్, సరాఫ్‌నాగరాజు, ఆత్మారాం, కన్నుజగదీష్, కౌన్సిలర్ మేఘా, శ్రీపాద్, శాంతానంద్‌పు రోహిత్, భీంసేన్‌రావు, శ్రీకాంత్, వెంకటేష్, మంజునాథ్, ప్రహ్లాద్, శ్రీధర్‌రావు పాల్గొన్నారు.

బీఎల్‌ఓలకు కిట్‌ల పంపిణీ



ఊట్కూరు: మండలంలోని రైతువేదిక భవనంలో కొనసాగుతున్న బీఎల్‌ఓల శిక్షణలో గురువారం తహసీల్దార్ సతీష్‌కుమార్ బీఎల్‌ఓలకు కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్‌కార్డులో చిరునామాను, మార్పులు, చేర్పులు, కొత్త ఓటర్‌కార్డులను నమోదుచేపట్టాలని కోరారు. మండలంలోని 51మంది బీల్‌ఓలకు సామగ్రితో కూడిన కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ తిరుపతయ్య, సూపర్‌వైజర్ గీత, అంజలి పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో వెలుగులోకి అక్రమాలు



సామాజిక తనిఖీలో విచారిస్తున్న డీఆర్‌డీఓ

దామరగిద్ద: ఉపాధి హామీ పథకంలో నిర్లక్ష్యం వహించిన వారికి జరిమానాలు విధించడంతో పాటు నోటీసులు జారీచేశారు. ఉపాధి హామీ పథకంలో 2021 సెప్టెంబర్ 1 నుంచి 2023 మార్చి 31 వరకు ఈజీఎస్‌తోపాటు పీఆర్, అటవీ శాఖలో రూ.8.56 కోట్లతో చేపట్టిన 1,383 పనులపై సామాజిక బహిరంగ సభ డీఆర్‌డీఓ గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో గురువారం దామరగిద్దలో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో టీఏలు, పంచాయతీ కార్యదర్శులు మాస్టర్‌ల నిర్వహణ కొలతల్లో తేడాలు, చేపట్టిన పనులను పూడ్చివేయడం, మస్టర్ ఎడిట్ చేయడం, పనిచేయని కూలీలను చేర్చడం వంటి వాటిపై రూ.42,031 జరిమానా విధించారు. అలాగే రైతులు చేపట్టిన బండ్‌ప్లాంటేషన్‌లో మొక్కలను రిప్లేస్ చేయకపోవడం, ఎవెన్యూ ప్లాంటేషన్‌లో పంచాయతీ కార్యదర్శులు, టీఏలు మొక్కలు రక్షించడంలో, తిరిగి నాటకపోవడం, ఫాంపండ్ గుంతలు పూడ్చివేడయం వంటి రూ.23 లక్షల విలువైన పనులు తిరిగి చేపట్టాలని నోటీసులు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సప్ప, జెడ్పీటీసీ సభ్యురాలు లావణ్య, జిల్లా ఇన్‌చార్జ్ ఆడిటింగ్ అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓలు విజయలక్ష్మి, శశికళ, ఎంపీఈఓ రమన్న, ఎస్ఆర్‌పీలు స్వామి, పాండు, ఏపీఓ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవిత సెంటర్ ఏర్పాటు



కృష్ణా: మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఎంఈఓ వెంకటయ్య భవిత సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సెంటర్ విద్యార్థులకు ప్రత్యేక అవసరాలను తీరుస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం నిజాముద్దీన్, ఐఆర్‌పీ నాగేశ్వర్, సీఆర్‌పీలు అమీన్‌రెడ్డి, రమేష్, ఎంఐఎస్ నరేష్, పాఠశాల హెచ్‌ఎం వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సన్మానించిన నాయకులు



ఎమ్మెల్యే చిట్టెంను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆత్మకూర్: మక్తల్ స్థానం నుంచి చిట్టెం రామ్మోహన్ రెడ్డికి బీఆర్ఎస్ టిక్కెట్ కేటాయించడంతో గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ప్రతి ఒక్కరి సంక్షేమమే ధ్యేయంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బంగారు శ్రీను, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, విండోఅధ్యక్షుడు కృష్ణమూర్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ కోటేష్, రైతు సంఘం అధ్యక్షుడు వీరేశలింగం, మార్కెట్ వైస్‌చైర్మన్ వేణురెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత నోట్‌పుస్తకాల పంపిణీ

నారాయణపేట రూరల్: మండలంలోని జాజాపూర్ జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులకు ఉచితనోట్ పుస్తకాలను సర్పంచ్ సుగందమ్మ గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం నాణ్యమైన బోధనతోపాటు మధ్యాహ్నభోజనం, రాగిజావ అందిస్తుందని, మనఊరు-మనబడి కింద కార్పొరేట్‌కు దీటుగా సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వపాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతుందన్నారు. హెచ్‌ఎం కనకప్ప, డీఎస్‌ఓ భానుప్రకాష్, టీచర్లు సత్యనారాయణ, మధుసూదన్, నిర్మల, శిరీష, శోభారాణి, కృష్ణవేణి, మాధవి, విజయ్, మాణిక్యప్ప పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



శివపార్వతుల కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

నారాయణపేట రూరల్: పట్టణంలోని శివలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. ఆలయ ఐదో వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చరణాలతో 11మంది దంపతులచే శివపార్వతుల కల్యాణమహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే ఆలయంలో శివలింగానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ – లింగబలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు గందెరవికాంత్, ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, కోషాధికారి అర్కంచిరవికుమార్, మంగళ్గిసచిన్, లిఖిరఘుబాబు, బర్మరవి, రాజేష్, మహిళా సంఘం అధ్యక్షురాలు మల్లికార్జునమ్మ, అనిల్, సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు శిక్షణ



మక్తల్: మండలంలోని మాద్వార్‌లో రైతువేదిక వద్ద గురువారం ప్రీ స్కూల్‌పై అంగన్‌వాడీ టీచర్లకు సీడీపీఓ సరోజిని శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్లు అంగన్‌వాడీలకు వచ్చే చిన్నారులకు ఎలా బోధించాలి.. కేంద్రాలకు రావడానికి పిల్లలకు ఏ విధంగా ఆసక్తికల్పించాలో శిక్షణ ఇచ్చారు. మ్యాప్‌ల ద్వారా చిత్రకరించి పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మహేశ్వరి, మల్లేశ్వరి , అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయవంతంపై ర్యాలీ



మరికల్‌లో విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

నారాయణపేట రూరల్ : ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ గురువారం పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు. భారత్ ప్రయోగించిన చంద్రయాన్ చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలిదేశంగా చరిత్ర సృష్టించడం ఎంతో ఆనందంగా ఉందంటూ నినాదాలు చేస్తూ, జాతీయ జెండాలతో పట్టణ పుర వీధుల గుండా కలియతిరిగారు. అంతకుముందు పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో టీవీ, ప్రొజెక్టర్‌లలో ప్రయోగాన్ని వీక్షించారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్: చంద్రయాన్ విజయవంతంపై గురువారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గోవర్ధన్, ఎస్ఐ హరిప్రసాద్‌రెడ్డి, యువక మండలి అధ్యక్షులు రవికిరణ్, రఘు, సంతోష్‌కుమార్‌లు పాల్గొన్నారు.

దామరగిద్ద: చంద్రయాన్ విజయవంతం కావడంపై మండల కేంద్రంలోని గీతం స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం పల్లవి, కరస్పాండెంట్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దత్తు పాల్గొన్నారు.



దామరగిద్దలో విజయోత్సవ ర్యాలీ



జాతీయజెండాలతో ర్యాలీ తీస్తున్న శిశుమందిర్ స్కూల్ విద్యార్థులు

సామాన్యుల్లా తిరిగితేనే ఓటేస్తారు

- కర్ణాటక ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

మద్దూరు: మా ప్రాంతంలో ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు గ్రామాల్లో సామాన్యుల్లా తిరిగితేనే ఓటు వేస్తారు. ఇక్కడ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగా గన్‌మెన్, ఎస్కార్ట్ వాహనం పోలీసులతో గ్రామాల్లోకి వెళ్తే ప్రజలు ఒక్క ఓటుకూడా రాదని కర్ణాటక ఎమ్మెల్యే కిరణ్‌కుమార్ తెలిపారు. గురువారం ప్రవాస్ యోజనలో భాగంగా ఆయన మండలంలోని ఖానీడ్, తిమ్మారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో పర్యటించి క్షేత్రస్థాయి కార్యకర్తలో పార్టీ స్థితిగతులను తెలుసుకున్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాపాలన నడుస్తుందన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి ప్రజలకు జవాబుదారీగా ఉండాలన్నారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లిలోని గురులోకామాసంద్ ప్రభును దర్శించుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, నాయకులు పున్నంచంద్‌లాహోటి, సుధాకర్‌రెడ్డి, శంకర్, హన్మంత్‌రెడ్డి, వెంకట్‌రాములు, మాసిరెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మక్తల్/ మాగనూర్: నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేస్తామని కర్ణాటక బీజేపీ ఎమ్మెల్సీ హేమలతనాయక్ అన్నారు. గురువారం పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జలేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రవాస్ యోజన కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సీఎం కేసీఆర్ రైతుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ఇప్పటికీ స్థానికంగా డిగ్రీ కళాశాల లేకపోవడం దారుణం అన్నారు. తెలంగాణలో ప్రజలు బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, నర్వ మండలాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్, అశోక్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు. అనంతరం హేమలతనాయక్ మాగనూర్ మండలంలోని నేరడగం పక్షిమాద్రి విరక్తమఠంను సందర్శించి పీఠాధిపతి పంచమ సిద్ధలింగ మహాస్వాముల ఆశీర్వాదం తీసుకున్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి



మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం నాయకులు

మరికల్: అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ముదిరాజ్‌లకు ఒక్క అసెంబ్లీసీటు ఇవ్వకపోవడంతో ఓటుతో బుద్ధిచెబుదామని మండల అధ్యక్షుడు ఆంజనేయులు, రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. అగ్రవర్గాలకు 51సీట్లు ఇచ్చిన కేసీఆర్ ముదిరాజ్‌లకు ఒక్క సీటు ఇవ్వకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ముదిరాజ్ జాతి అంటే కేసీఆర్ చిన్నచూపు చూస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరం ఏకమై కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని సూచించారు. కార్యక్రమంలో రామకృష్ణ, మొగులయ్య, రాజు, రమేష్ పాల్గొన్నారు.

చదవడం, రాయడం తప్పనిసరి



విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

ఊట్కూరు: మండలంలోని మల్లెపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం ఎంఈఓ వెంకటయ్య ఆకస్మికంగా తనిఖీచేశారు. వెలుగు అభ్యాసమిత్ర 45రోజుల కార్యక్రమానికి సంబంధించిన వివిధ అంశాల సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమం పూర్తయ్యేవరకు ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే డీఆర్‌పీలు మండలంలోని పులిమామిడి, బిజ్వార్ పాఠశాలలను సందర్శించారు. కార్యక్రమంలో డీఆర్‌పీలు శ్రీకాంత్, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు కృష్ణ, వసుంధర, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా బ్రిడ్జి పనులు



కొనసాగుతున్న బ్రిడ్జి పైప్‌లైన్ పనులు

నర్వ: మండలంలోని పెద్దకడ్మూర్, కొత్తపల్లి గ్రామాల మధ్యన ఉన్న గజ్జలమ్మవాగుపై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ మేరకు గ్రామ సర్పంచ్ సుజాత, ఉప సర్పంచ్ సువర్ణ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఇచ్చినమాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేశారన్నారు. నిధుల మంజూరుతోపాటు పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించడంతో పనులు శరవేగంగా నడుస్తున్నాయన్నారు. నిధులు మంజూరుచేసిన ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డికి గ్రామస్తుల తరఫున బీఆర్ఎస్ నాయకులు మల్లేష్, రాజారెడ్డి, అశోక్, బి.రాములు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

మీ సేవా నిర్వాహకులకు కమీషన్ పెంచాలి



నర్వలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న మీసేవా నిర్వాహకులు



మక్తల్‌లో తహసీల్దార్ సువర్ణరాజుకు వినతిపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

నర్వ: పెరుగుతున్న ధరలకనుగుణంగా మీ సేవా నిర్వాహకుల కమీషన్‌ను పెంచాలని మీ సేవా నిర్వాహకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ రాజాగణేష్‌కు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవా ద్వారా 2017 డిసెంబర్ నాటికి 10కోట్ల లావాదేవీలు జరగడంతో ఐటీరంగానికి కేంద్రస్థాయిలో గుర్తింపు వచ్చిందని తెలిపారు. మీ సేవా నిర్వాహకుల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. నిర్వాహకులకు హెల్త్‌కార్డులతోపాటు ఇన్సూరెన్స్‌ను వర్తింపచేయాలన్నారు. వినతిపత్రం అందించిన వారిలో సంఘం నాయకులు టి. అంజయ్య, బాల్‌రాజు, రాయుడు ఉన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం మీసేవా నిర్వహకులకు కమీషన్ పెంచాలని మీసేవా సంఘం నాయకులు నరేష్ కోరారు. గురువారం మీసేవా సమస్యలపై తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో మీసేవా నిర్వాహకులు ప్రకాష్, మహమ్మద్‌రఫీ, గురుమూర్తి, ఆశకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మక్తల్: ప్రభుత్వం మీసేవా నిర్వహకులకు కమీషన్ పెంచాలని మీసేవా సంఘం నాయకులు గురువారం తహసీల్దార్ సువర్ణరాజుకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నిర్వహకులు బాలకిష్టయ్య, శివానంద, ఫిరోజ్, మల్లేష్, నరేష్, శ్రీధర్‌గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: మీ సేవా నిర్వహకుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం మండలంలోని తహసీల్దార్ కాళప్పకు నిర్వహకులు వినతిపత్రం అందజేశారు.

మరికల్: మీ సేవా సమస్యలను పరిష్కరించాలని గురువారం జిల్లా ప్రధాన కార్యదర్శి జిన్నారం శ్రీనివాస్ గురువారం మండలంలోని తహసీల్దార్ సునితకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో శ్రీను, శేఖర్, బీంరాజ్ పాల్గొన్నారు.

మాగనూర్: మీ సేవా నిర్వహకుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్దార్ అమీర్‌కు నిర్వహకులు గురువారం వినతిపత్రం అందజేశారు.విజయదత్త రెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: మీ సేవా కేంద్రాలను ప్రభుత్వం పట్టించుకోవాలని నిర్వాహకులు గురువారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ధరణీ సర్వీసులను కేవలం మీ సేవా కేంద్రాలకే కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మీసేవా నిర్వాహకులు రమేష్, కన్నప్ప, కృష్ణ, సురేష్, పాండు, రవితేజతోపాటు పలువురు పాల్గొన్నారు.

మద్దూరు: మీసేవా నిర్వహకుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని గురువారం తహసీల్దార్ జయరాములుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని నిర్వహకులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వహకులు కంరోద్దీన్, రాంగోవిందు, ఖాసీం, వెంకటేష్, నవీన్ పాల్గొన్నారు.